# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

– ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ మహేష్,ఎమ్మెల్యే బడేటి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఏలూరు 47వ డివిజన్ తంగెళ్ళమూడి తిలక్ నగర్ పాత మసీదులో శనివారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉపవాస దీక్షలు

- తరువాయి 2లో..

నేటి దినపత్రిక
18వ సంవత్సరం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,23 మార్చి 2025 8 పేజీలు

## ప్రపంచ స్థాయిలో లేసు అల్లికలతో

# నరసాపురానికి ప్రత్యేక గుర్తింపు





- కొత్త ఉత్పత్తులు,డిజైన్లు తయారీపై దృష్టి పెట్టాలి
- మహిళలు బలోపేతం కావాలి
- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, మంత్రి రామానాయుడు

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని రుస్తుంబాధలో గల ఇంటర్నేషనల్ లేసు ట్రేడ్ సెంటరులో హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ,రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు,ప్రభుత్వ విఫ్,స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ,ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు సంయుక్తంగా పాల్గొని, ఎగ్జిబిషన్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ హస్త కళాకారుల ఎగుమతి ప్రోత్సాహక మండలి ( ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్-అనే సంస్థను 1986లో ఏర్పాటు చేసి,దేశవ్యాప్తంగా ఉన్న హస్తకళాకారులను ఒకచోటికి చేర్చడం జరిగిందన్నారు. హస్తకళాకారులు తయారు చేసే వివిధ వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేయడానికి, ఎటువంటి లాభాపేక్ష లేకుండా మద్దతుగా నిలుస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఈ సంస్థ ప్రతినిధులు అభినందనీయం అని అన్నారు.దేశవ్యాప్తంగా 70 మందికి పైగా హస్త కళాకారులను ఒక చోటికి చేర్చి, వివిధ రకాల వస్తువులను ఇక్కడ ప్రదర్శించడానికి ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటరు– నరసాపురం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి రైల్వే స్టేషన్లలో 15 వేలకు పైగా స్టాళ్లను ఏర్పాటు చేసి,హస్తకళాకారులు తయారు చేసినటువంటి వస్తువులు, అమ్మకాలు పెంచడానికి కృషి చేస్తోందని తెలిపారు. మీరు తయారు చేసే లేసు ఉత్పత్తులకు ఒక బ్రాండు క్రియేటు చేసుకోవాలని, అందుకు కావాల్సినటువంటి సహాయ సహకారాలు

- తరువాయి 2లో..

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు

## భాగస్వాములు కావాలి..




- జిల్లాలో ఎక్కడ రోడ్లపై చెత్త వేయకూడదు
- ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదు

**భీమవరం, మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి శనివారం స్వచ్ఛఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మార్కెటింగ్ శాఖ ఏడితో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడ ప్లాస్టిక్ వాడుకూడదని, రోడ్లపై చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దేవాలయాల వద్ద పువ్వులు, పళ్ళు, ఇతర వ్యర్థ పదార్థాలు వంటి వేస్ట్ ఎక్కువగా ఉంటుందని దానిని రీసైక్లింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కూరగాయలు మార్కెట్లు, హెూటల్స్, షాపింగ్ కాంప్లెక్స్ లు, రెసిడెన్సీలు హాస్పిటల్స్ వద్ద వచ్చే వ్యర్థ పదార్థాలను స్థానికంగానే కంపోస్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను

- తరువాయి 2లో..

## అత్యాచారం,హత్య కేసు ఛేధించిన

# పోలీసులకు ప్రతిభ పురస్కారాలు









**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలిక పై అత్యాచారం ,హత్య కేసులో ఏలూరు పోక్సో యాక్ట్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నలుగురు ముద్దాయిలకు జీవితకాల శిక్ష విధించిన కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రతిభ పురస్కారాలను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్ అందజేశారు. గుంటుపల్లి గుహలు,జీలకర్రగూడెం గ్రామం,తడికలపూడి మండలం 2019 ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 11 గంటలకు మృతురాలు,ఆమె ప్రియుడు ఖాళీ సమయాన్ని గడపడానికి గుంటుపల్లి గుహల గుట్టల వెనుకకు వెళ్ళగా,వారు దారి తప్పినట్లు మృతురాలు,ఆమె బాయ్‌ఫ్రెండ్ ఏకాంత ప్రదేశంలో ఖాళీ సమయాన్ని గడుపుతుండగా నిందుతుడు డబ్బు ఇవ్వాలని దంపతులను డిమాండ్ చేశాడు. లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. కానీ, మృతుడి ప్రియుడు ప్రతిఘటించిజుట్టుపట్టుకుని ఎదిరించాడు. దీనిపై కోపోద్రిక్తుడై నిందుతుడు మృతుడి ప్రియుడిని దుంగకర్రతో కొట్టాడు.అది గమనించిన ఇతర ముద్దాయిలు

- తరువాయి 2లో..





## పారిశ్రామికాభివృద్ధి,

# ఉద్యోగ అవకాశాలకు ప్రాధాన్యత

– 50 పర్యాటక ప్రదేశాలలో కొల్లేరు,పోలవరం ప్రాజెక్ట్‌లకు ప్రతిపాదనలు

– జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ(దిశ) సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో నిల్పి,అర్హత కలిగిన ప్రతీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రాధాన్యతగా చేపట్టాలని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోనిగోదావరిసమావేశపుహాలులో శనివారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటాపద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయంతోపాటు పారిశ్రామికంగా

- తరువాయి 2లో..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం





**కైకలూరు,మేజర్‌న్యూస్:** దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న వారికి, మరియు ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టం. ఆరోగ్య సమస్యలు మొదలైన వాటి వల్ల ప్రభావితమై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం వంటిది అని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు.

ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిగా ఆదుకుంటున్నారని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారు. బాధితులు అవసరమైన సమయాల్లో రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

లబ్ధిదారులు: ముదినేపల్లి గ్రామం ఆలపాటి వెంకటరాం ప్రసాద్ రూ:2,07,799/- కోడూరు గ్రామం అడుసుమిల్లి వెంకటేశ్వరరావు రూ:1,71,202/-ఈడేపల్లి గ్రామం లోకం మోహన్ బాబు రూ : 94,810/-కాళ్ల పాలెం గ్రామం మర్రివాడ సునీత రూ :20,000/- కోరుకొల్లు గ్రామం తోట లక్ష్మీ స్వామి రూ :45,125/-కలిదిండి గ్రామం సయ్యద్ ఫణేనాహ టబస్ మ్ 1,11,345/ వరహాపట్నం గ్రామం బట్రాజు నరసింహ స్వామి రూ: 51,922/-చటాకాయ గ్రామం మోరు వెంకటరాజు రు:72,205/-సింగనపూడి గ్రామం భగతి శిరీష రూ: 1,23,144/- ఇ%శీ%గిలి పాక లంక గ్రామం మోరు హర్ష సాయి రూ: 1,69,647/-చెక్కులు అందించినారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.కామినేనిచొరవతో కొల్లేటికోటలో పల్లె పండుగ పనులు



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో శ్రీ కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి గుడికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం స్థానిక ఎమ్మెల్యే చొరవతో సుమారు కోటి 40 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించినారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొల్లేటికోటలో ఇప్పటివరకు గ్రావెల్ రోడ్డు కూడా వెయ్యలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కామినేని ప్రత్యేక శ్రద్ధతో కోటి 40 లక్షలతో పనులు పనులు ప్రారంభించడంతో మాకు చాలా ఆనందంగా ఉందని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అని గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిసి రోడ్డుకి సహకరించిన కామినేని శ్రీనివాస్ (ఎమ్మెల్యే) కొలుసు పార్థసారధి (మంత్రి) పుట్ట మహేష్ (ఎంపీ) కొల్లేరు ప్రాంతం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ ), కొల్లి రాంబాబు ,తులసీ పూర్ణచంద్రరావు (గ్రామ సర్పంచ్) భలే సముద్రుడు( ఎంపీటీసీ) బలే నరేష్ .జల్లూరి వెంకన్న బాబు, మెట్ట నాగయ్య. బలే శ్రీనివాసరావు వాసాల శ్రీనివాసరావు. కొల్లేటి కోట గ్రామస్తులు పాల్గొన్నారు,

## గ్రామాల అభివృద్దే ద్యేయం .. ప్రభుత్వ విప్ నాయకర్



నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం మండలం లోని చామకూరిపాలెంగ్రామంలోరూ. 20 లక్షలుతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా నాయకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ,ఏఈలతో పాటు నాయకులు బందేల రవీంద్ర ,వలవల నాని, వాతాడి కనకరాజు,గుబ్బల మర్రాజు, బల్ల హనుమంత్,చముకురిరమేష్,వట్టిప్రోలుసతీష్,కౌరు రాంబాబు అధికారులు, నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన






**పెదవేగి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) యం. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో 'జాతీయ నీటి దినోత్సవం' సందర్భంగా అవగాహన సదస్సును ఏలూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బులి కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బులి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం నీటి సమస్యను ఎదుర్కొంటుందని

ఈ సమస్యని సమిష్టి కృషితో అధిగమించాలని, ప్రతి గ్రామములోనూ ఇంకుడు గుంటలు నిర్మించడం, చెరువులను పునఃరుద్ధించడం, విరివిగా చెట్లను నాటడం ద్వారా ఈ సమస్యను కొంతమేర అధికమించవచ్చని అట్లాగే నీటిని వృధా చేయరాదని సూచించారు.ఏలూరు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి రచన మాట్లాడుతూ నేటి సమాజం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రామాలలో అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఈ సమస్యను సమూలంగా నిర్మించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని సూచించారు

అలాగే అపరిచిత వ్యక్తులు లతో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులు తారసపడినప్పుడు పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లను అవసరాలకు మాత్రం ఉపయోగించాలని సోషల్ మీడియాలో ఉపయోగించకుండా ఉండటమే ఉత్తమమైన సూచించారు

అలాగే ఈకార్యక్రమంలో జంగారెడ్డిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కెరాజరాజేశ్వరి తేజస్వి, తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వి.యన్.రంజిత్ కుమార్ పాలకొల్లు రెండవఅదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పి.వి.యన్.యల్.లావణ్య, న్యాయవాది పి రత్నరాజు మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా రైతులకు అనేక రకాల ప్రయోజనాలు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా రైతులకు అనేక రకాల ప్రయోజనాలను కల్పిస్తున్నామని కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ క్షేత్రస్థాయి అధికారి ఎం కిరణ్ కుమార్ తెలిపారు. పెదవేగి మండలం కొండలరావుపాలెం గ్రామంలో శనివారం కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా సరఫరా చేయబడిన ఎరువులను రైతులకు అందించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రామంలో 190 హెక్టార్లలో కొబ్బరి పంటకు సుమారు 33 లక్షల రూపాయలు విలువచేసే ఎరువులను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి రైతుకు ఒక హెక్టారుకు మొదటి సంవత్సరం 17500 రూపాయలు, రెండవ సంవత్సరం, 17500 రూపాయలు చొప్పున మొత్తం రెండు సంవత్సరాలకు గాను 35 వేల రూపాయల విలువ కలిగిన ఎరువులు గాని, మొక్కలు గాని పంపిణీ చేయడం జరుగుతుందని కొబ్బరి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు పాలడుగు నరసింహారావు, బి వెంకటరెడ్డి, మంతెన బాబురావు, అబ్బూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

ఎమ్మెల్యే డాక్టర్ కామినేని





**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం వేమవరప్పాడు, తామరకొల్లు, ఆచవరం గ్రామాలలో నరేగా నిధులు ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లోనే అభివృద్ధిపదంలో నడిపిస్తున్నటువంటి ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు. ముఖ్య సమస్యలలో ఒకటైన రహదారుల మరమ్మతులు గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తున్నారు అని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలలో అన్ని అంతర్గత రోడ్లు సీసీ రోడ్లు అయ్యే విధంగా చూడటమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని ప్రధాన రహదారులు కూడా గుంతలు లేని విధంగా మరమ్మతులు చేయిస్తున్నాము అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమినాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఐక్యవేదిక నాయకులు కాకిలేటి హౌస్ అరెస్ట్



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ అవమాన పరుస్తూ తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి కొంతమంది కులహంకారులు అంబేద్కర్ విగ్రహం మెడలో చెప్పుల దండ వేసి అవమానించారు. దీనికి నిరసన మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన చేసేందుకు పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యకు పాల్పడిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న మాలల ఐక్యవేదిక నాయకులు కాకిలేటి ఆనంద్ కుమార్ ను చి ట్టవరంలోని ఆయన నివాసం లో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం మెడలో చెప్పులు దండ వేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# టిప్పర్లతో మట్టి తోలితే సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఈరోజు కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఏలూరు ఆర్‌డిఓ అచ్యుత అంబరీష్, మరియు రెవెన్యూ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు నియోజకవర్గంలో మైనింగ్ గురించి వస్తున్న వర్తలను దృష్టిలో పెట్టుకుని ఇకపై నియోజకవర్గంలో టిప్పర్లతో మట్టి తొలితే వెంటనే సీజ్ చేసేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జీవనోపాధి కోసం ట్రాక్టర్లతోనే మట్టి రవాణా చెయ్యాలని అది నియోజకవర్గం దాటకూడదు అని అన్నారు. ఈ విషయంలో నాకుటుంభ సభ్యులైన ఉపేక్షించేది లేదని, నియోజకవర్గ ప్రజలకు తప్ప బయటకి వెళ్ళటానికి వీలులేదని అవసరమైతే నియోజకవర్గ సరిహద్దుల వద్ద చెకపోస్ట్ లు ఏర్పాటు చేస్తాం అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా గోవులు కనిపిస్తే గోశాలలకి పంపించేస్తాం ఒక్కసారి గోశాలకి వెళ్తే ఇక ఆ ఆవులపై పూర్తి హక్కు గవర్నమెంట్‌దే వాటి యజమానులకు ఎలాంటి హక్కు ఉండదు కాబట్టి మీ యొక్క ఆవులను వెంటనే మీరు తోలుకు వెళ్ళాలి అని అన్నారు. కొల్లేరు సమస్యపై మాట్లాడుతు కూటమి ప్రభుత్వం కొల్లేరు సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది త్వరలోనే సమస్య పరిష్కారం అవ్వుతుంది అని సుప్రీం కోర్టులో కూడా ఈ సమస్య పై కేసు నడుస్తుంది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు అని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటు స్థానిక ప్రజలు జీవనం సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల కాటు నుండి ప్రజలను కాపాడండి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వైద్యులు,సభ్యుల వేడుకోలు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** పిల్లలు ,పెద్దలు, మహిళలు కోతులు , కుక్కల కాటులకు గురవుతున్నారని పిహెచ్సి వైద్యులతో పాటు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ముదినేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ వేసవిలో తాగునీటి సరఫరాకుకర్చుకు వెనకాడకుండా గ్రామ పంచాయితీలు, అధికారులు సమన్వయంతో చూడాలన్నారు.దేవపూడి పిహెచ్సి వైద్యులు మధుసూదన్ రావు మాట్లాడుతూ మండలంలో ముదినేపల్లి , దేవపూడి , గురజ పిహెచ్సిల పరిధిలో కుక్క కాటుకు,కోతి కాటుకు గురైనవారి సంఖ్య పెరుగుతోందని దాన్ని అరకట్టేందుకు గ్రామపంచాయతీల పరిధిలో చర్యలు చేపట్టాల్చి ఉందన్నారు. మహిళల్లో రక్తహీనత కేసులు అధికమవుతున్నాయన్నారు. వారు తీసుకుంటున్న చర్యలు వివరించారు. తహసిల్దార్ సుభాని మాట్లాడుతూ రీసర్వే పై గ్రామసభలు నిర్వహించగా 240 అర్జీలు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఏవో వేణుమాధవ్ మాట్లాడుతూ 11 వేల ఎకరాల్లో మినుము సాగు చేసినట్లు రైతుల వద్ద నుండి 32వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ , వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత ,రాచూరి రాధ , జడ్పీటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , వివిధ శాఖల అధికారులు,ర్పంచ్లు ,ఎంపీటీసీలు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో ప్రపంచ జల దినోత్సవం



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలం లోని సీతారాంపురంలో గలస్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. శనివారం జరిగినఈకార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపీచంద్, సివిల్ హెచ్ఓడి జీవీఎల్ఎస్ మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నీటి సంరక్షణ భవిష్యత్తు తరాల కోసం అనే అంశంపై వారు మాట్లాడుతూ నీటిని సంరక్షించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. మానవాళి మనుగడ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం నీటి అవసరం ఎంతో ఉన్నదన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగినఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ విస్సామాణిక్యాలరావు, కృష్ణమోహన్ నీటి యొక్క ప్రాధాన్యతను వివరించారు. కళాశాల చైర్మన్ కేవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చించినాడలో న్యాయ అవగాహన సదస్సు

యలమంచిలి,మేజర్‌న్యూస్ :మైనర్ బాలలపై జరుగుతున్న నేరాలను అరికట్టుటకు, నేరానికి పాల్పడిన వ్యక్తికి విధించే శిక్షల పై మారుమూల గ్రామాలలోని ప్రజలకు "లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం " గురించి అవగాహన కల్పించేందుకు శనివారంయ లమంచిలి మండలం చించినాడ గ్రామ పంచాయతీ నందు నరసాపురం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయఅవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్ పాల్గొని, ఇటీవల పోక్సో చట్టం క్రింద నమోదైన కేసులలో చాలా వరకు దగ్గరి రక్తసంబంధీకులు ఈ అఘాయిత్యాలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. అంతరించిపోతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థే దీనికి కారణం అని,తల్లిదండ్రులే తమ పిల్లలకుఎవరితో ఏవిధంగా ప్రవర్తించాలో చెప్పాలన్నారు. రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ పోక్సో చట్టం క్రింద ఎక్కువగా మైనర్ బాలల పైనే మారుమూల గ్రామాల నుండే కేసులు నమోదవుతున్నట్లు గుర్తించి,ఈ చట్టం పై రిమోట్ ఏరియాలో న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్ని జిల్లా,మండల న్యాయ సేవాధికార సంస్థలను ఆదేశించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. స్కూల్ లేదా కళాశాలలకు వెళ్ళే పిల్లలకు చట్టం క్రింద కేసు నమోదైతే నేర స్థాయిని బట్టి 7సం.రాలు నుంచి జీవిత ఖైదు జరిమాన విధించే అధికారం ఉందన్నారు. ఈ సందర్భంగా కొన్ని కేసులను వివరించారు. కాబట్టి, ప్రతి ఒక్కరూఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ సిబ్బంది,సర్పంచ్ మహిళా పోలీసులు, గ్రామ కార్యదర్శులు




సహకరించి తమ విధినిర్వహణలో పోక్సో చట్టం గురించి వివరించాలన్నారు. విద్యార్థులు కూడా మనసులో భయంతో లేకుండా తల్లిదండ్రులకు, టీచర్లుకి ఏమైనా ఇబ్బంది కలిగితే తప్పకుండా చెప్పాలన్నారు. విద్యార్థులు అపరిచితులకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండి, మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ ఇందిరా, ప్యానెల్ న్యాయవాదులు పద్మజ, చాముండేశ్వరి, శిరీష,సర్పంచ్‌రాజమణి,ఇ.ఓ.,శ్రీ హరి ప్రసాద్ మహిళా పోలీసు పారా లీగల్ వాలంటీర్లు. విజయ కుమార్, డి.వరలక్ష్మి ,ప్రతిభ, హై స్కూల్ హెడ్ మాస్టర్,విద్యార్థులు, ఎలమంచిలి పోలీసు స్టేషన్ ఏ.ఎస్.ఐ,అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీ మృతి ఘటనపై కేసు నమోదు





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** మండలంలోని సంకర్షణపురానికి చెందిన వ్యవసాయ కూలీ ముత్యాల చక్రవర్తి (30) కోత యంత్రం పల్టీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే. అనంతరం గుడివాడ ఆసుపత్రి నుండి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆటోలో సంకర్షణపురంకు తరలిస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో నిరసనకు దిగడంతో సుమారు 4గంటల పాటు రాకపోకలు జరగలేదు. అనంతరం మృతుని భార్య ముత్యాల మౌనిక ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్ డ్రైవర్ కట్టా సుబ్బారావు కారకుడని ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ పద్మజ కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో పి.ఎమ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## దేవుని ఆజ్ఞలకు అనుగుణంగా జీవించాలి

– బిషప్ పొలిమేర జయరావు





**దెందులూరు, మేజర్‌న్యూస్ :**ప్రతి ఒక్కరు విశ్వాసంతో నిత్యం ప్రార్థనలు చేయాలని, దేవుని ఆజ్ఞలకు అనుగుణంగా జీవించాలని ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు అన్నారు. గుండుగొలను ఆర్సీఎం చర్చిలో శనివారం ఫాదర్ కాకి చార్లెస్ ఆధ్వర్యంలో నిత్య సహాయమాత ఉత్సవాలు జరిగాయి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు మాట్లాడుతూ ఇరుగుపొరుగు వారికి సహాయపడుతూ తమ వలె అందర్నీ ప్రేమిస్తూ దేవుని దీవెనలు పొందాలన్నారు. నూజివీడు ఆర్సిఎం చర్చి ఫాదర్ సుప్రసిద్ధ గాయకులు లావు జయరాజు ఏలూరు కదీ డ్రల్ చర్చి డైరెక్టర్ ఫాదర్ ఐ మైకేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా ఆధ్యాత్మిక జీవన విధానం ఉండాలన్నారు. దేవుని పట్ల విశ్వాసం భయభక్తులు కలిగి ఉండాలన్నారు. నిత్య ప్రార్థనలు దేవునికి ఇష్టమైన క్రియలతో అందరూ జీవించాలన్నారు. ఆర్.సి.యం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ పి. బాల మాట్లాడుతూ నిత్య సహాయమాత ఉత్సవాలు విజయవంతం అవ్వడానికి చర్చి ఫాదర్ కాకి చార్లెస్ సంఘస్తులు యువత మర్యాదల సభ్యులు సంఘ పెద్దలు సమిష్టి కృషి అభినందనీయమన్నారు. స్థానిక ఆర్.సి.యం చర్చి ఫాదర్ జి అమ్మన్ రాజా మాట్లాడుతూ ఐక్యతతో సాధించలేనిది ఏమి ఉండదన్నారు గుండుగొలను ఆర్సీఎం సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ దంపతులు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దంపతులు శనివారం ఉదయం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు తూర్పు గోపురం వద్ద పూర్ణ కుంభ స్వాగతం పలుకుగా వారు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామి వారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు. దేవాలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపకను అందించారు.

# వైఎన్‌లో 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌పై వర్క్ షాప్




నరసాపురం,మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ.వై.ఎన్.కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంటుల సంయుక్త ఆధ్వర్యంలో 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ యుగంలో కెరీర్ నిర్మాణం' అనే అంశంపై వర్క్‌షాప్ ను నిర్వహించారు. శనివారం జరిగినఈ వర్క్‌షాప్‌లో ప్రధాన అతిథిగా ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని ఫైనాన్స్ జనరల్ మేనేజర్ ప్రసాద్ శ్రీరామ కవచం పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ రంగంలో వాణిజ్య, నిర్వహణలో ఉన్న కెరీర్ మార్గాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగాప్రసాద్ శ్రీరామకవచం విద్యార్థులకు వాణిజ్య నిర్వహణ రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ ప్రభావం పెరిగిపోతున్న నేపథ్యంలో కొత్త అవకాశాలను గురించి వివరిస్తూ, ఈ రంగాలలో కెరీర్ కోసం అవసరమైన నైపుణ్యాలు,విద్యపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులకు రిస్క్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్, ఫైనాన్షియల్ జర్నలిజం, సోషల్ ఎంట్ర ప్రెన్యూర్ షిప్,ఫైనాన్షియల్ కంటెంట్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటి విభాగాల్లో సర్టిఫికేట్లు పొందాలని, ఉడెమీ, అలిసన్ వంటి ఆన్‌లైన్ వేదికల లో కోర్సులు చేసి తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రత్యేకంగా, మార్కెట్ పరిసరాలు, వ్యాపార వాతావరణం, పరిశ్రమలో అగ్రగామి సంస్థలు తీసుకుంటున్న వ్యూహాలపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.ఈ అనుభవం ఉన్నవారికి నిజమైన ప్రపంచ సవాళ్లను అర్థంచేసుకోవడంలో, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంచుకోవటంలో సహాయపడతుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కనకారావు,అధ్యక్షత వహించారు. రీసెర్చ్ అండ్ అకాడమిక్ అడ్వైజర్ ఆర్‌వీసుబ్బారావు,పి.జి.డైరెక్టర్ డా.ఎన్.చింత రావు, మేనేజ్ మెంట్ స్టడీస్ హెడ్ డా.ఆర్.పార్థసారధి ,కళాశాల డీన్ డా.జి.శ్రీరామకృష్ణ, కామర్స్ హెడ్,వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

# జేబీరాలో అలరించిన ఫుడ్ కార్నివాల్



నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని సీతారాంపురంలో గల జేబీరా విద్యాసంస్థల్లో శనివారం ఫుడ్ కార్నివాల్ నిర్వహించారు.విద్యార్థులు వందరకాల ఆహారపదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల వ్యవస్థాపకులు జాకబ్ బీరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వంటకాలు తయారు ప్రదర్శనలో ఉంచిన విద్యార్థులు, తల్లిదండ్రు లను అభినందించారు. వంటకాలను రుచి చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యా సంస్థల కార్యదర్శి జోసెఫ్ బీ రా మాట్లాడుతూ ఎంతో ప్రయాసపడి వంటకాలను తయారు చేసి ఫుడ్ కార్ని వాల్ లో ప్రదర్శించటం గర్వించదగ్గ విషయం అన్నారు. గత ఏడాది సహజ సిద్ధముగా పండించిన వివిధ రకాల కాయగూరలను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. విద్యా సంస్థల తరఫున సోమవారం పేదలకు ఆహారాన్ని ఉచితంగా అందించనున్నట్లు డైరెక్టర్ పిన్ని బీర తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు జక్కంశెట్టి లాకేష్,వేగి జకరయ్య, రాంబాబు, శ్రీనివాస్, జేబీరా విద్యా సంస్థల ప్రతినిధులు జయశీలబీరా ఎలిజబెత్ బీరా,శారా రాణి, ప్రిన్సిపాల్స్ బాలాజీ, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13 నుంచి అంబేద్కర్ గురుకులంలో ప్రవేశ పరీక్షలు



ద్వారకాతిరుమల, మేజ ర్‌న్యూస్: అం బేద్కర్ గురు కులం పాఠ శాలలో 2025 26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 13వ తేదీతో ముగిసినట్లు ద్వారకాతిరుమల అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి అన్నారు.ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 6న నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాలతో ఏప్రిల్ 13వ తేదీ కి వాయిదా పడిందన్నారు. ఏప్రిల్ 13వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 5వ తరగతి,అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు ఇంటర్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ రాణి తెలిపారు.

# కుముదవల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సాగి మధుసూదన్ రాజు మృతి బాధాకరం





**– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** గ్రామాభివృద్ధికి పరితపిస్తూ పార్టీలకు అతీతంగా అందరికీ మంచి స్నేహితుడుగా ఉండే కుముదవల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సాగి మధుసూదన్ రాజు ఆకస్మిక మృతి తీవ్ర బాధాకరమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలోని సాగి మధుసూదన్ రాజు నివాసానికి వెళ్లి సాగి మధుసూదన్ రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కేంద్రం మంత్రి వర్మ మాట్లాడుతూ మధుసూదన్ రాజు మృతి తెలుగుదేశం పార్టీకే కాకుండా తనకు కూడా వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు.ఆయన తనకు దగ్గర బంధువు అని, మధుసూదన్ రాజు ఆకాంక్షల సాధనకు ఆయన మిత్రులు, గ్రామస్తులు కలిసి కృషిచేయాలని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, కదిదిండి పవన్, నీటి సంఘం ప్రాజెక్ట్ చైర్మన్ కునాదిరాజు మురళి రాజు, భూపతి రాజు రమేష్ రాజు, భూపతిరాజు శ్రీకృష్ణ భూపతి రాజు రవికుమార్ రాజు, భూపతి రాజు నాగేంద్ర వర్మ, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# విమాన గోపుర స్వర్ణమయ పథకానికి 1లక్ష 51వేయ్యి విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ విమాన గోపుర స్వర్ణమాయ పథకానికి గ్రామానికి చెందిన ఇడిముడి శ్రీను రూ1,51,116/–లు విరాళాన్ని ఆలయ ఆఫీస్ వద్ద సిబ్బందికి అందజేశారు. దాతకు దేవాలయ ఏఈఓ నటరాజ్ బాండ్ పత్రాలను ప్రసాదాలను అందించి స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందించారు.

# నాటుసారాయి నిర్మూలనపై అవగాహన సదస్సు



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: నాటు సారా సేవించడం వలన అనేక అనర్థాలు ఉన్నాయని నాటు సారాను నిర్మూలించాలని అవగాహన కల్పించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాటు సారా నిర్మూలన నవోదయం 2. 0 లో భాగంగా జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో ఉన్న నాటు సారాయి ప్రభావిత గ్రామాలైన జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి(ఎ కేటగిరి) పి.అంకంపాలెం(సి కేటగిరి) ఉండడంతో ఆయా గ్రామాల లోని సర్పంచ్, వీఆర్వో వీఆర్ఏ లతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నాటు సారాయి సేవించడం వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించామని అన్నారు. నవోదయం 2.0 ప్రచార రథంతో అవగాహన కల్పిస్తున్నామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనుబాబు తెలియజేసినారు. ఈకార్య క్రమంలో ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త గంధం బోసు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని తాటాకులగూడెం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంధం బోసు ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పార్టీ శ్రేణులతో కలిసి మృతుడు గంధం బోసు నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అనంతరం బోసు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోసు కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దండగుల దాడిలో అనుమానాస్పద రీతిలో గంధం బోసు మృతి చెందటం బాధాకరమని ఈ ఘాతకానికి పాల్పడింది ఎవరనేది తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని వైయస్సార్ పార్టీ తరఫున తాను డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. నివాళులర్పించిన వారిలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సంద ప్రసాద్, సీనియర్ నాయకులు బోద శ్రీనివాసరెడ్డి, చిట్టిబొమ్మ శ్రీనివాస్, సున్నం సురేష్, వంకా రామకృష్ణ, కుంజ చిన రాముడు, కొప్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే తలమానికంగా అంబేద్కరు భవనం





**– పెదగరువు రోల్ మోడల్ పంచాయతీగా తీర్చిదిద్ది, ఎస్సీలకు అండ**
**– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని,ప్రజా ప్రభుత్వం అన్నిటిని గాడిలో పెట్టి ప్రజలు మనోభావాలు అనుగుణంగా పాలన అందించి,స్వర్ణయుగం తెస్తామని మంత్రి రామానాయుడు అన్నారు. శనివారం పట్టణములో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ భవనాన్ని, పెదగరువు డాక్టరు బి.ఆర్. అంబేద్కరు భవన మండపాన్ని ప్రారంభోత్సవం, జిం ప్లస్ రామయ్య హాలు గృహాలు వద్ద అధికారులతో మంత్రి రామానాయుడు సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ భవనం ఏర్పాటు 30 సంవత్సరాల కల అని అన్నారు.నేను చదువుకున్న రోజుల్లో సైకిల్ మీద స్కూలుకు వెళ్ళేటప్పుడు, పిల్లర్సు మాత్రం ఉండేవని అన్నారు. తొలిసారి 2014 లో శాసనసభ్యునిగా గెలుపొందిన తర్వాత టిడిపి ప్రభుత్వంలో రూ 2.50 కోట్లతో అంబేద్కర్ భవనాన్ని సుందరవనంగా నిర్మిస్తే,గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రూపాయి ఖర్చు పెట్టలేదని కనీసం రంగులు కూడా వెయ్యలేకపోయారన్నారు. మిగిలిన పనులు పూర్తిచేసి ఎస్సీ కుటుంబాలకు వాడుకలోకి తెస్తామన్నారు. పాదయాత్రలో పెదగరువు ఒక ఇంటిలో రాత్రి నిద్ర చేశానని ఒక్క రోజు పడ్డ భాధలు,వారు 365 రోజులు ఎలా భరిస్తున్నారని ఆలోచన చేశానని అన్నారు. నూటికినూరుశాతం ఎస్సీలు ఉన్న గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాను నిధులు ద్వారా రహదారులు,అండరు గ్రౌండు డ్రైనేజీ, పాఠశాల, తదితర మాలిక సదుపాయాలు కల్పించామన్నారు. దొడ్డా సూర్యచంద్రరావు, సత్యవతి పేరుమీద మండపం నిర్మాణం చేయడం,వారి కుటుంబ సభ్యులను మంత్రి రామానాయుడు అభినందించారు.స్మశాన వాటిక రహదారి నిర్మాణానికి రూ 18 లక్షలు మంజూరు చేస్తున్నానని,గ్రామాన్ని రోల్ మోడల్గా తీర్చిదిద్దామని అన్నారు. జింరామయ్య గృహాలు 2014లో 10 శాతం మాత్రమే నివసించేవారని వాళ్ళ బాధలు వర్ణనాతీతం అన్నారు.గత పది ఏళ్లుగా స్వంత ఖర్చులతో త్రాగునీటిని సరఫరా చేస్తున్నానని ఇకనుండి మీ కాలనీలో రక్షిత మంచినీరు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్,ఆర్డీవో దాసిరాజు,పురపాలక సంఘం కమీషనరు బి.విజయసారథి, తహశీల్దారు వై.దుర్గా కిషోర్,సంబంధిత అధికారులు,నాయకులు గండేటి వెంకటేశ్వర రావు,పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు, కోడి విజయ భాస్కర్,పాముల రజినీకుమార్, పెనుమత్స రామభద్రీరాజు,మామిడిశెట్టి పెద్దిరాజు, బిరుదుకోట సోమశేఖర్, చినమిల్లి గణపతి రావు,పీతల శ్రీనివాసు,వార్డు సచివాలయం సిబ్బంది, గృహావాసులు,ప్రజలు,టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే నిలిపివేయాలి





**– మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ,ధర్నా**

**ఆచంట,మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ ఆచంట సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన మాల సంఘాల జేఏసీ నాయకులు సుప్రీంకోర్టు తీర్పును లెక్కచేయని ప్రభుత్వాలు కుల గణన చేసాక ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ డిమాండ్ చేశారు. క్రిమిలేయర్ పాటించాలంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది మాలలపై వివక్షతో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం.. 1997, 98లో చంద్రబాబు వర్గీకరణ చేసిన. చివరకు ఛీ కొట్టడం జరిగింది మందకృష్ణ మాదిగకు కోట్ల రూపాయలు ఇచ్చి కృత్రిమ ఉద్యమాలు చేయించారు. మాలలను అనగదొక్కడానికి తెలంగాణ,ఏపీ ముఖ్యమంత్రులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చీకటమిల్లి మంగరాజు,గుమ్మాపు సూర్య వర ప్రసాద్,చవ్వాకుల భరత్ కుమార్,కటికతల రాజారావు,ఎోడాదాసి.జైపాల్,సత్య సుదమా,కోట వెంకటేశ్వర రావు, సుంకర సీతారాం, ముని బాబు, పోతుమూడి. రామచంద్రరావు, పిల్లి.నాగన్న, ప్రవీన్ మధు జెంట్రీ తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికులకు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన




**ఏలూరు,మేజర్ న్యూస్ :**రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం స్థానిక చోదిమెళ్ళలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు బాలబాలికులకు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పైన అవగాహన సదస్సును ఏలూరు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి రచన, జంగారెడ్డిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి కె.రాజ రాజేశ్వరి తేజస్వి, పాలకొల్లు రెండవ అదనపు జూనియర్ జడ్జి పి.వి.యస్.యన్.యల్ లావణ్య , తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వి.యన్. రంజిత్ కుమార్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివిఎన్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ జాగ్రత్తగా ఉండాలని వారి పైన ఎటువంటి అనుమానం వచ్చిన తల్లిదండ్రులకు కానీ ఉపాధ్యాయులు కానీ తెలియచేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి కె రాజ రాజేశ్వరి తేజస్వి మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలల చిన్ననాటి నుండి పర్యావరణ రక్షణ మీద దృష్టి సారించాలని చిన్ననాటి నుండి మొక్కలను నాటడం ద్వారా, ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయడం ద్వారా నీటిని సంరక్షించుకోవచ్చని సూచించారు,న్యాయవాది పి.రత్నరాజు మాట్లాడుతూ బాలల రక్షణ కోసం అనేక చట్టాలను ఏర్పాటు చేయడం జరిగిందని అయినా సమాజంలో అక్కడక్కడ జరిగే సంఘటనలకు చింతించవలసి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే బొలిశెట్టి సమీక్షా సమావేశాలు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం డివిజనల్, మండల స్థాయి, పురపాలక సంఘ ముఖ్యమైన అధికారులు ప్రభుత్వ విప్ శాసనసభ్యుల వారి కార్యాలయం నందు బొలిశెట్టి శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న వేసవికాలం తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, కాలువలు కట్టక ముందే గ్రామాల్లోని ప్రతి మంచినీటి చెరువులలో అలాగే పట్టణంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నందు కూడా మంచినీటితో నింపుకోవాలని, కాలువలు కట్టిన తర్వాత పూడిక తీయడం ద్వారా త్రాగు, సాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. హెూటల్ యజమానులు, తినుబండారాలు అమ్మే చిరు వ్యాపారులకు ప్రజలకు అందించే పరిశుభ్రమైన ఆహార పదార్థాల విషయమై తగిన సూచనలు, హెచ్చరికలు జారీ చేయడం ద్వారా ప్రజా ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, మండల తహసీల్దార్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పురపాలక సంఘ నీటి సరఫరా సిబ్బంది, పంచాయతీరాజ్, ఇంజనీర్స్ పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న జనసైనికుడికి రూ. 25వేల సాయం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా బ్లడ్ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న ఏలూరు జనసేన పార్టీకి చెందిన బొత్స శ్రావణ్ కుమార్ అనే కార్యకర్తకు జనసేన పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో రూ.25వేలు నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త వర్మ ఫణి బాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం నగర కమిటీ ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. జనసేన పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ మాట్లాడుతూ స్థానిక హీరో షోరూంలో పనిచేసే జనసేన పార్టీకి చెందిన శ్రవణ్ కుమార్ అనే జనసైనికుడు గత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. సుమారు 25 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు శనివారం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, బెజవాడ నాగభూషణం కుమార్, పెరుమాళ్ళ జనార్థన్ రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని మండలంలో అన్ని గ్రామాల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. నీటి వినియోగం, నీటి విశిష్టత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.నీటిని వృధా చేస్తే భవిష్యత్ లో జరిగే పరిణామాలను వివరించారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.1 కోటితో దొండపాడు గ్రామాభివృద్ధి





**– శనివారపుపేట సచివాలయం ద్వారా పౌర సేవలు**

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**దెందులూరు,మేజర్‌న్యూస్ :** రూ. 1 కోటితో దొండపాడు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రీకారం చుట్టారు. ఏలూరు కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధిలోనీ దొండపాడులో శనివారం ఉదయం స్థానిక నాయకులు,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భాను ప్రతాప్ సహా పలు శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. దొండపాడులోని చింతమనేని కాలని సహా పలు వీధుల్లో ఉన్న రోడ్లు,డ్రైనేజీల అధ్వాన్న పరిస్థితిని పరిశీలించి సత్వరమే గ్రామంలో రోడ్ల నిర్మాణాల తోపాటు అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని, అందుకు తగిన అంచనాలను తక్షణమే రూపొందించాలని ఏలూరు కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులకు సిబ్బందికి ఎమ్మెల్యే సూచన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి ,ఈ స్థానం,గౌరవం ఇవ్వటంలో ఎంతో ప్రేమాభిమానాలు చూపిన దొండపాడు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దొండపాడు గ్రామం గత వైసిపి హయాంలో కార్పొరేషన్‌లో విలీనం అయింది అని,కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు అని అన్నారు. గ్రామంలోని పలు కాలనీల్లో ఇల్లు ఉండి ప్రజలు నివసిస్తున్నప్పటికి అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని వైసిపి అసమర్ధ పాలన వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దొండపాడు గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. గ్రామంలో 450 మీటర్ల తారు రోడ్డు నిర్మాణంతో పాటు, అండర్గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణానికి చర్యలు చేపట్టామని,సత్వరమే అంచాలను సిద్ధం చేసి నివేదికలు అందించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించామని తెలిపారు. అందుకోసం రూ. 1కోటి రూపాయల నిధులను కేటాయించా మని, ఆ నిధులుతో జరగాల్సిన పనులు కేటాయింపు నిర్ణయం కూడా స్థానిక ప్రజలకే ఇస్తున్నామని తెలిపారు. అదే విధంగా దొండపాడు ప్రజలకు కేటాయించబడిన చోదిమెళ్ళ సచివాలయం దూరం అవటం వల్ల ఇబ్బంది పడుతున్నారు అని, వారికి స్థానిక శనివారపు పేట సచివాలయం ద్వారా పౌర సేవలు అందించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని ఏలూరు మున్సిపల్ కమిషనర్‌కు సూచించటం జరిగిందని, సత్వరమే దొండ పాడు ప్రజలకు శనివారపుపేట సచివాలయం ద్వారా పౌర సేవలు అందిస్తామని ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు.

## ప్రజలు సుఖ, సంతోషాలతో జీవించాలని ప్రార్థించా



**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలు సుఖ, సంతోషాలతో జీవించేలా ఎల్లప్పుడు ఆశీస్సులు అందిం చాలని శ్రీ నూకాలమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు 46వ డివిజన్ పరిధిలోని కొత్తపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆల యంలో జరుగుతున్న జాతర మహోత్స వంలో శనివారం ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీకు మంగళ వాయిద్యాలు, డప్పుల చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,నూకాలమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. కూటమి నాయకులతో కలిసి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులను ఎంపీ మహేష్ కుమార్ అభినందించారు. ఆలయ అభివృద్ధి విషయంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## దిశా కమిటీకి పది మంది పేర్లు ప్రతిపాదించిన ఎంపీ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీలో(దిశా) సభ్యులుగా పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పది మందిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రతిపాదించారు. దిశా కమిటీలో సభ్యులుగా నత్తా దివ్య దీప్తి, చీకటి కవిత,అడపా నాగలక్ష్మి, ముసునూరు లక్ష్మీ, రందే లక్ష్మి సునీత, షేక్ కరీముల్లా షా ఖాదరి, జంగం వెంకటేశ్వం రావు, మొడియం సింగ రాజు, పిల్లరిశెట్టి సంధ్య,ఆలూరి రమేష్ కుమార్ నియమిం చాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి ఎంపీ మహేష్ కుమార్ ప్రతిపాదనలు పంపించారు. వీరిని సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది.

# బెట్టింగ్ యాప్ భూతాల నుండి యువతను రక్షించేది ఎవరు ?

**– గంటకు వందల కోట్ల వ్యాపారం – గత ఏడాది కొందరు ఆత్మహత్యలు**

**– బెట్టింగ్ నిర్వహించే వారిపై చర్యలు ఏవి ?**

**ఏలూరు క్రైమ్,మేజర్ న్యూస్ :** వస్తే వచ్చింది పోతే పోతుంది అనే ధైర్యం. ఆ రెండు మిస్ అయ్యాక చివరికి మిగిలేది అంతం. ఆటలో ఎవరు ఓడి ఎవరు గెలిచినా బలైపోయేది ఆశాజీవులే. ఆత్మహత్యలు హత్యలు బెట్టింగ్ యాప్లకు బానిసైన యువత చివరికి ఆత్మహత్యలు వల్ల కుటుంబాలకు కుటుంబాలే కూలిపోతున్నాయి. జిల్లా పోలీస్ యంత్రాంగం ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేసి బెట్టింగ్ భూతం యాప్‌ల పై ఉక్కు పాదం మోపిన రోజుకొక బెట్టింగ్ యాప్ యువతలను ఆకర్షిస్తుంది. శనివారం నుండి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కావడంతో ఎంతమంది యువత ఈ జిల్లాలో బెట్టింగ్ యాపులతోపాటు స్థానికంగా నిర్వహించే బెట్టింగ్ మాఫియా వల్ల యువత బలి కాపోతున్నారా అని తల్లిదండ్రులలో ఆవేదన చెందుతున్నారు. తల్లిదండ్రులు కొనిచ్చిన మొబైల్ ఫోన్స్, ద్విచక్ర వాహనాలు, కార్లను అధిక వడ్డీల కు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడంతో పాటు బెట్టింగ్ కు అలవాటు పడిన యువత అనేక నేర చరిత్రలకు పాల్పడుతున్నారు. తీసుకునే అప్పు తీర్చలేక తల్లిదండ్రులకు సమాధానం చెప్పుకోలేక బెట్టింగులకు బానిసైన యువత మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులు అనేకమంది యువతను ఆకర్షించి బెట్టింగ్ ఊబిలో ముంచుతున్నారు. గతంలో





స్థానికంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై ఇలాంటి సమయంలో తాలూకా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెట్టింగ్ పాల్పడే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల కొంతలో కొంతైనా యువత బెట్టింగ్ నుండి రక్షణ పొందుతారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జిల్లాకు వచ్చిన దగ్గర నుండి అనేక సమస్యలపై తక్కువ కాలంలోనే స్పందించి కింద స్థాయి అధికారులకు దిశ నిర్దేశాలు ఇచ్చి నేరాలు చేసే వారికి కఠిన శిక్ష పడి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తున్నారని. అదేవిధంగా బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా జిల్లా ఎస్పీ నేతృత్వంలో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ యువతను బెట్టింగ్ భూతాల ఊబిలో నుండి కాపాడుతారనే నమ్మకం ఉందని పలువురు అంటూన్నారు. ఏలూరు జిల్లా ఏలూరు నగర పరిసర ప్రాంతాల్లో బెట్టింగ్ నిర్వహించే వారి పాపాల లెక్కలు తేలడం పక్క అని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

## రౌడీ షీటర్లు,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

**– నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం**






**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో సిసిటిఎన్ఎస్ ద్వారా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పండగ, పట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలసమయంలో విధులు నిర్వహించిన పోలీసులను అభినందించారు. గత నెల కేసుల సమీక్ష చేసి,బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కరించి, నివేదికలను జిల్లా కార్యాలయానికి పంపించాలి. సీసీటీవీ పర్యవేక్షణ, గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియమాలు పాటించేలా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పోలీసులు మర్యాద పూర్వకంగా బాధితులతో వ్యవహరించాలని సూచించారు. అవినీతి, రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎస్పిలు,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేయాలి





**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని గ్రామాల రేషన్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేయాలని ప్రజా పంపిణి రెవిన్యూ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ చెప్పారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలార్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో కొంతవరకు ఇ.కె.వై.సి చేసినట్లు చెప్పారు. మిగిలిన రేషన్ లబ్ధిదారులు అందరికి ఆన్లైన్ నవీకరణ,మొబైల్ సవరణ తదితర రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## విరివిగా చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు

**– ఎంపీ పుట్టా మహేష్,ఎమ్మెల్యే బడేటి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వేసవి తీవ్రత నేపథ్యంలో పాదచారుల దాహార్తి తీర్చడానికి ఏలూరు పార్లమెంట్ పరిధిలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు 24వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ కడియాల విజయలక్ష్మి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ శనివారం ప్రారంభించారు. ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలు నూరుశాతం పూర్తి చేయడమే నాతొలి ప్రాధాన్యత

– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** టిడిపి ప్రభుత్వం హయాంలో 90 శాతం పూర్తి చేసిన టిడ్కో గృహాలను,గత ప్రభుత్వం ఐదేళ్లలో 10 శాతం పూర్తి చేయలేక పోయారని నిరుపేదలు మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని మంత్రి రామానాయుడు అన్నారు.శనివారం టిడ్కో గృహాల పనులను పురపాలక సంఘం అధికారులు,సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, లబ్ధిదారులతో కలిసి మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలతో పాటు ఎన్టీఆర్ టిట్కో గృహాలను నిర్వీర్యం చేసారని, అరబస్తా సిమెంటు,రూపాయి పని నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో 8 లక్షలు ఇండ్లు,పాలకొల్లులో 6,130 ఇండ్లు 90 శాతం పూర్తయినను, మిగిలిన పనులు పూర్తి చేయక లబ్ధిదారులకు అందజేయ లేకపోయారని అన్నారు. ఐదేళ్లలో 10 శాతం పూర్తి చేయలేక పోయారని, వారి రంగులు మాత్రం వేసుకున్నారని అన్నారు. ఒక్కొక్క ఇండ్లను రూ 3.60 లక్షలు చొప్పున తాకట్టు పెట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇండ్లకు రూ 5 వేలు కోట్లు అప్పు తెచ్చుకుని ఆ నిధులు పక్కదారి పట్టించారన్నారు. హడ్కో నుండి 1500 కోట్లు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టామని తెలిపారు. జూన్ లోపుగా నూటికి నూరు శాతం టిడ్కో ఇండ్లను పూర్తిచేసి పేదవాని స్వంత ఇంటి కలను నిజం చేసి పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ పట్టణముగా తీర్చిదిద్దుతామని మంత్రి రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, పురపాలక సంఘం కమీషనరు బి.విజయసారథి, సంబంధిత అధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు, జక్కంపూడి కుమార్, జగ్గురోతు రాంబాబు, మల్లంపల్లి ఫకీరుబాబు, బందెల భాస్కరరావు,పీతల శ్రీనివాసు,వార్డు సచివాలయం సిబ్బంది,టిట్కో గృహా వాసులు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సిపిఐ ప్రచార జాతా

– సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 23 నుంచి సిపిఐ ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీ శత వార్షికోత్సవాలను జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లడానికి ఈనెల 23 ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయం నుండి 36 డివిజన్ భగత్ సింగ్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి భగత్ సింగ్ వర్ధంతిని జరిపి అనంతరం నగరంలో జాతా నిర్వహిస్తామని తెలిపారు. ఈ జాతాని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ ప్రారంభిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ సిపిఐ నిర్వహిస్తున్న ఈ జాతా ద్వారా ప్రజల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరిస్తామన్నారు. రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఈ జాతాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే పోలవరం నియోజకవర్గ అభివృద్ధి





– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి

**టి.నర్సాపురం,మేజర్న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న సేద్యపు నీటి కుంట కార్యక్రమాన్ని మండలంలో శనివారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వల్లంపట్ల, పుట్రేపు గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన భూమిని పరిశీలించి ఉచితంగా ఇచ్చిన రైతులను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. శ్రీరామవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మరి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని దానికి అందరూ సహకరిస్తున్నారని అభివృద్ధి ఏంటో మేము చేసి చూపిస్తామని అన్నారు. ముఖ్యంగా ఈ మండలంలో రైతులు విద్యుత్ సమస్యలపై తన దృష్టికి వచ్చిందని విద్యుత్తు సమస్యలు లేకుండా నిరంతరం నాణ్యతమైన విద్యుత్తు సరఫరా చేయుటకు కొత్తగా రెండు సబ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

టీ నర్సాపురం మండలం రాజపోతేపల్లి గ్రామంలో నిర్మించిన రెండు ఇంకుడు గుంతలలో అవకతవకలు జరిగి నట్లు ఎమ్మెల్యేకి స్థానికులు తెలియపరిచారు. వెంటనే దానికి సంబంధిం చిన అధికారులు పిలిచి ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రభుత్వం ఇచ్చిన సూచనలతో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని రైతులకి సూచించారు. పని దినాలు పెంపు కోసం ఎనర్జీఎస్ కొన్ని నిబంధనం ఏర్పాటు చేశారని వివరించారు. మండలంలో కొన్ని గ్రామాల్లో కొంతమంది సొంత పెత్తనాలు చేసి రైతులని తప్పుదోవ పట్టిస్తున్నారని అలా చేయడం వల్ల ప్రభుత్వం నుంచి రైతులకి రావలసిన సొమ్ము ఆగిపోతుందని తెలియపరిచారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు చేసే పనులు వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకుడు గుంతలు తీసేటప్పుడు యంత్రాన్ని ఉపయోగించకూడదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మ డి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికు మార్, మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్,మాజీ జడ్పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు,సొసైటీ మాజీ అధ్యక్షులు బంతు సత్యనారా యణ,పెద్దిన సత్యనారాయణ, కాసననేనీ వెంకట్రావు,అద్దంకి జగ్గారావు, మండల తాసిల్దారు, సాయిబాబు, రెవిన్యూ సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ అభిమానులు,ఎన్ఆర్జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ఎదుట ఆందోళన



**పెదవేగి,మేజర్ న్యూస్ :** ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద తమకు న్యాయం చేయాలంటూ పెదవేగి మండలం, వేగివాడ గ్రామస్తుల ఆందోళన చేశారు. శుక్రవారం ఉదయం భీమడోలు రైల్వే గేటు సమీపంలో పల్సర్ మోటార్ వాహనంపై వెళ్తున్న వేగివాడ ఎంఆర్సి కాలనీకి చెందిన గంట భరత్ కుమార్ గుర్తు తెలియని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. భరత్ కుమార్ ఏలూరు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ నిన్న మృతి చెందాడు. శనివారం ప్రభుత్వాసుపత్రి వద్ద తమకు న్యాయం చేసే వరకు పంచనామా చేయకూడదని బంధువులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు ముందు బైటాయించి నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని నిరసన తెలియజేస్తున్న వారిని పోలీసులు అదుపు చేశారు.

## రూ.20 కోట్లతో రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు తణుకు, ఆకివీడు పట్టణాలలోని రైల్వే స్టేషన్లలో సుమారు రూ. 20కోట్లు పైగా వ్యయ ముతో డ్రైనేజీలు, గూడ్స్ షెడ్లు, హమాలీల రెస్ట్ రూము, సైకిల్ స్టాండ్, ప్రహరీలు, వాటర్ పైపు లైన్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినది. పాలకొల్లు, శృంగ వృక్షం రైల్వే ట్రాక్ల వద్ద రోడ్లు కొత్తగా నిర్మించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా డి ఆర్ యు సిసి మెంబర్ జక్కంపూడి కుమార్ పాలకొల్లు రైల్వే స్టేషన్ ను సందర్శించి రైల్వే స్టేషన్ ఇన్చార్జి ఏ.స్నేహ, రైల్వే స్టేషన్ సిబ్బంది,అభివృద్ధి పనులు చేయుచున్న కాంట్రాక్టర్ తో కలిసి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి వారికి తగు సూచనలు చేసి తర్వాత రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించడం జరిగినది. జక్కంపూడి కుమార్తో పాటు కొల్లి కొండా ప్రసాద్, బోడ కనకరాజు,చెరుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో నీటి సమస్యలు అధిగమించాలి

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.సునీల్ కుమార్




**పెదవేగి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) యం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ఉన్నత పాఠశాల నందు జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బుల్లి కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బుల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం నీటి సమస్యను ఎదుర్కొంటుందని ఈ సమస్యని సమిష్టి కృషితో అధిగమించాలని, ప్రతి గ్రామములోనూ ఇంకుడు గుంటలు నిర్మించడం, చెరువులను పునఃరుద్ధించడం, విరివిగా చెట్లను నాటడం ద్వారా ఈ సమస్యను కొంతమేర అధికమించవచ్చని అట్లాగే నీటిని వృధా చేయరాదని సూచించారు. ఏలూరు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి.రచన మాట్లాడుతూ నేటి సమాజం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రామాలలో అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఈ సమస్యను సమూలంగా నిర్మించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె రాజరాజేశ్వరి తేజస్వి,తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వి.యన్.రంజిత్ కుమార్ పాలకొల్లు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వి.యన్. యల్. లావణ్య, న్యాయవాది పి.రత్నరాజు,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.